తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్

సోమవారం
24 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08

Follow :

# కాముని చెరువును చెరబట్టిందెవరు?

## చెరువులో మట్టి పోస్తూ మింగేస్తున్న అక్రమ మార్కులు

### రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు పట్టదా?

*శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో విపరీతంగా భూముల రేట్లు పెరగడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను చెరువులపై పడింది. అవకాశం కోసం ఎదురుచూస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు వేసవికాలం మొదలవుగానే చెరువులలో మట్టి నింపే  పనులు చక చక మొదలుపెట్టారు.*

➤ మెయిన్‌లో..

- ఎస్టీఎల్ పరిధిలో ఇంటి నిర్మాణాలపై విచారణ జరిగేనా?
- అంధకారంలో మున్సిపల్ మున్సిపల్ అధికారులు
- చెరువులను కాపాడాల్సింది హైడ్రానేనా?
- కాముని చెరువును హైడ్రా అధికారులు కనుకరించైనా.
- శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు ఎండిపోవడానికి కారణం ఎవరు.?





## ఘనంగా సంత్ సేవ్‌లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**హయత్ నగర్, (జనం సాక్షి) :** సంత్ సేవ్‌లాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ చైర్మన్ నందు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అడిషనల్ డిసిపి రాందాస్ తెజవత్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  సంత్ సేవ్ లాల్ మహారాజ్ స్ఫూర్తిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని ముందుకు వేళల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాబోయే యువతకు సంత్ సేవ్ లాల్ మహారాజ్ చరిత్ర ని తెలుకోవాలి అని అన్నారు.  బంజార ప్రజానీకం రాజకియంగా, ఆర్ధికంగా బలంగా స్థిరపడాలని అన్నారు. బజార సాంస్కృతిక సాంప్రదాయంతో, కలకారులకతో నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి వెంకన్న, మద్దిమడుగు ఆంజనేయ స్వామి పీఠాదీపతి, మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్, దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాదవ్ రాజ్ కుమార్,  డాక్టర్ సీతారాం నాయక్, వెంకట్ బంజార, వెంకట్ నాయక్, సిరి నాయక్, బంజార విద్యార్థులు, పాల్గొన్నారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ వార్షికోత్సవం

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :** నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య బస్తిలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి ఆలయ 21వ వార్షికోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్యాంప్రసాద్, గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, చిన్న, నాగరాజు, హనుమంతు, బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, షాకీర్, కృష్ణ యాదవ్, తాఫీక్, చోటు, స్థానిక ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా గాబ్రియల్ గ్రామర్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**హయత్ నగర్, ఫిబ్రవరి 23(జనం సాక్షి) :** మనసురాబాద్ డివిజన్ పరిధి లోని రాజేశ్వరి కాలనీలో గల శ్రీ గాబ్రియల్ గ్రామర్ హై స్కూల్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, పాఠశాల కరస్పాండ్  సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి లు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య అనేది మనిషిని ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుందని అన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఆట, పాటలతో అందరినీ ఆకట్టుకున్నాయి.  విద్యార్థులు సమాజానికి డ్రగ్స్ మమ్మారి గురించి సందేశాత్మక  విషయాన్ని దృశ్య నాటకం ద్వారా తెలియపరిచారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎంతో ఉత్సవ భరితంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పారంద రమేష్, ఏఎస్ఐ కృష్ణ, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శిరీషా రెడ్డి, సంధ్యారెడ్డి, పార్వతి, ప్రసన్న, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### విలువలతో కూడిన గొప్ప విద్య అందించడం

# సరస్వతి శిశుమందిర్ పాఠశాలలే

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి23(జనం సాక్షి) :** విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి నిర్మాణంలో పాలు పంచుకునే పౌరులను శ్రీ సరస్వతి శిశుమందిర్ లు తయారు చేస్తున్నాయని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయ పడ్డారు. ఇతర విద్యాసంస్థలు చదువు చెప్పడానికి మాత్రమే పరిమితం అవుతాయని, కానీ విద్యా భారతి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు అసలు సిసలు భారతీయత ను బోధిస్తున్నాయి ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ బండ్లగూడ జాగీర్ లోని శారదా ధామం ప్రాంగణంలో నెలకొని ఉన్న శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం వార్షికోత్సవం కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేవ వర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పాఠశాల అధ్యక్షులు అర్జున్ గౌడ్, కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, శ్రీ సరస్వతీ విద్యాపీఠం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ తిరుపతిరావు, రాష్ట్ర సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్ ఆయనకు స్వాగతం పలికారు. మొదటగా ప్రాంగణంలోని శ్రీ సరస్వతి ఆలయాన్ని గవర్నర్ సందర్శించారు. అనంతరం విద్యాలయం ప్రాంగణం లో వార్షికోత్సవం కార్యక్రమాన్ని వీక్షించి గవర్నర్ తమ సందేశాన్ని అందించారు. పుస్తకాల చదివితే సమాచారం మాత్రమే అందుతుందని, కానీ ఈ విద్యాలయాలు భావితరం నాయకులను తయారు చేస్తున్నయని, భారత సమాజం వికాసం కోసం కృషి చేస్తున్నాయిని ఆయన అభిప్రాయ పడ్డారు. శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలోని పిల్లల నడవడిక, ఆచార్యుల ఆత్మీయ శిక్షణ, నాయకత్వం అందిస్తు న్న ఆహ్లాదకరమైన వాతావరణం చూసి గవర్నర్ జిష్ణుదేవ వర్మ పులకించి పోయారు. ఆశువుగా సర్వ మంగళ మాంగ ల్యే.. అంటూ అనేక శ్లోకాల్ని ఆయన చదివి వినిపించా రు. రూపం దేహి అంటే అంటే చక్కటి పౌరులు, జయం దేహి అంటే జాతి నిర్మాణంలో విజయం, యశోదేహి అంటే విశ్వ గురువుగా భారత్ కు కీర్తి ప్రతిష్టలు, ద్విషో జహి అంటే చీకట్లో తొలగిస్తూ దేశం ముందుకు సాగాలని, ఇందులో విద్యార్థులు యువత ముఖ్యపాత్ర పోషించాలని ఆయన అభిలషించారు. ప్రస్తుత భారతీయ సమాజం పెద్ద సంఖ్యలో యువతను నడిపించే పటిష్టమైన నాయకత్వాన్ని కలిగి ఉందని ఇది చరిత్రలో అరుదైన ఘట్టం అని ఆయన వివరించారు. శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం విద్యార్థు లకు ఆచార్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ గవర్నర్ ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సూర్యనారాయణ, భాగ్యనగర్ విభాగ కార్యదర్శి రవీందర్ శర్మ, పాఠశాల ప్రిన్సిపాల్ బిక్షపతి, కార్యవర్గ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నేడు సిబిఐటి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**రాజేంద్రనగర్,(జనంసాక్షి):**వేసవికాలం దృశ్య వివిధ మరమ్మతుల పనుల కోసం తేదీ 24న ఫీడర్ల మీద మాత్రమే విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని నార్సింగ్ ఏఈ వి. మణి కంఠ తెలిపారు. సిబిఐటి సబ్టేషన్ పరిధిలోని. 11కెవి గండిపేట్ ఫీడర్ ఉదయం 10 గంటల నుండి1 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగు తుందని సంబం ధిత వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

### బిడ్డకు సనువాలే ముఖ్యం

**ఉప్పల్ (జనం సాక్షి ):** ప్రతి బిడ్డకు 6 నెలలు వచ్చే వరకూ తల్లిపాలు ఇవ్వడమే ఆరోగ్యానికి మంచిదని, పౌష్టికరమైన పోషకాలు తల్లిపాలలో ఉంటాయని ఉప్పల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ సంధ్యారాణి తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డ కు 6 నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలన్నారు. తల్లిపాలు లేని సమ యంలో ఆసుపత్రికి వచ్చి సంప్రదిస్తే తగిన సూచనలు అందిస్తామని పేర్కొన్నారు.




## చికెన్, గుడ్లు ఆరోగ్యానికి మేలు

**తప్పుడు ప్రచారాలను నమ్మకండి : కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**హయత్ నగర్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :** మన్సూరాబాద్, హయత్నగర్ డివిజన్లోని సహారా ఎస్టేట్స్ రోడ్డు, లెక్చరర్స్ కాలనీ, వినాయక నగర్ కాలనీలో వెన్ వెంకాబ్ చికెన్ వారి ఆధ్వర్యంలో ఉచిత చికెన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చికెన్, గుడ్లు తినటం ఆరోగ్యానికి చాలా అవసరమని, బర్డ్ ఫ్లూ మన రాష్ట్రంలో లేదని సోషల్ మీడియా, ఇతర మాధ్యమంలో వస్తున్న పుకార్లు నమ్మవద్దని అన్నారు. చికెన్, గుడ్లను 70 డిగ్రీలు సెంటిగ్రేడ్లలో ఉడకపెట్టి వండుతారు కాబట్టి దాంట్లో ఎలాంటి వైరస్ ఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక చికెన్ సెంటర్ వ్యాపారులు, వెన్ వెంకాబ్ చికెన్ సంస్థ సిబ్బంది, బిజెపి నాయకులు, చికెన్ ప్రియులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పర్ పల్లిలో కన్నుల పండువగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి23(జనం సాక్షి)** రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లిలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శ్రీ యోగానంద సరస్వతి స్వామిజీ, శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠ పీఠాధిపతుల కరములచే వేద మంత్రోచ్ఛా రణల మధ్య విగ్రహ ప్రతిష్ట చేశారు. గత నాలుగు రోజుల నుంచి ప్రాత కాలం నుండి హెూమాలు, మంత్రపుష్పం, శిల విగ్రహాలకు జలాధివాసము, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభం ప్రతిష్ట తో కన్నుల పండువగా జరిగింది. దేవాలయం లో అయ్యప్ప స్వామి పంచలోహాల విగ్రహం 5 అడుగుల ఎత్తు ఉండడం తో భారతదేశంలోని మొదటి విగ్రహం అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, సామ భూపాల్ రెడ్డి, సామా ఇంద్రపాల్ రెడ్డి లు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక గ్రామ ప్రజలు నియోజకవర్గ నుంచి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు పాల్గొని విజయవంతం చేశారు.

### "మన ఆలోచన" ఆధ్వర్యంలో

## సంత్ గాడ్గే జయంతి ఉత్సవాలు



**హయత్ నగర్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :** నాగోల్‌లోని మన ఆలోచన ప్రధాన కార్యాలయం లో పెద్దవూర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సంత్ గాడ్గే 150వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ సంత్ గాడ్గే స్వచ్ఛభారత్ పితామహుడు అని చరిత్రలో పరిశుభ్రతే దైవమని తొలి సంఘసంస్కర్త అని చీపుర్లతో వీధులన్నీ కీర్తించిన మతిష్కాలని శుభ్రం చేసిన వాగ్గేయకారుడు సంత్ గాడ్గే బాబా అని అన్నారు. గుడికి బదులు బడిలో ఆధ్యాత్మికత వేదికి నాదని అంబేద్కర్ దేవుడు అన్న దక్షకుడని, సామాజిక న్యాయం కోసం పరితపించిన సంఘ విప్లవకారుడు సంపత్ గాడ్గే. సమస్త ఛందసాలను హేతుతో ఖండించిన సాధువు అని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలని చెప్పిన పర్యావరణ వాది, జీవితాన్ని, సమాజానికి అర్పించిన సర్వసంగ పరిత్యాగి సంత్ గాడ్గే బాబా అని ఈ సందర్భంగా అన్నారు. ఆయన జీవిత చరిత్ర, నేటి, రేపటి యువతరానికి ఒక స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూస నరసింహ బెస్త, రేవల్లి నరేష్, గౌరీ పుష్పలత రత్నం, శ్రీనివాస్ అద్వకేట్, వినయ్ కుమార్ రజక, బచాబోయిన శ్రీనివాస్, అందేపాటి రమేష్, వేముల కొండల్, వేముల రమేష్, బీసీ సంఘం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి మహెూత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

- ఉప్పల ట్రస్ట్ నిర్మించిన శివాలయం దేవాలయాన్ని ఈనెల 26న ప్రారంభం
- పరమశివుని ప్రాణ ప్రతిష్ఠకు భక్తులందరూ తరలి రావాలని పిలుపు
- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి ఫిబ్రవరి 23(జనంసాక్షి):** గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన సొంత నిధులు రూ,3 కోట్లతో నిర్మించిన నూతన శివాలయం,పరమశివుని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు.శివరాత్రి ఉత్సవాల మహెూత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం తలకొండపల్లి గ్రామ పెద్దల చేతుల మీదుగా ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఉప్పల వెంకటేష్ సుమారు రూ,3 కోట్లతో నూతనంగా ఆలయాన్ని నిర్మించడం ఎంతో గొప్ప విషయమని,గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పరమశివుని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఈ ప్రాంత ప్రజలు భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, రొయ్యల యాదయ్య,మాజీ ఎంపిటిసి హేమరాజు,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్,సింగల్ విండో డైరెక్టర్ డైరెక్టర్లు కటికల శేఖర్ యాదవ్, యాదయ్య, ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ యాదవ్,ఆవంచ నరసింహారెడ్డి, మల్లేష్, పోతుగంటి కృష్ణ, గణేష్, కుమార్, చంద్రయ్య, శ్రీశైలం యాదవ్, గ్రామ పెద్దలు,యువకులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ యంత్ర, విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం



**హయత్ నగర్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి)** సరూర్నగర్ పరిధిలోని, పోచమ్మ బస్తి చెరుకు తోట కాలనీలో శ్రీ స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం 23 ఫిబ్రవరి ఉదయం 7 గంటల 55 నిమిషాలకు ఘనంగా నిర్వహించినారు. ఆలయ చైర్మన్ కప్పెర కృష్ణారావు, వైస్ చైర్మన్ సుందరగిరి విజయ్ కుమార్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సరూర్నగర్ చెరుకు తోట కాలనీలో పోచమ్మ బస్తి వద్ద నిర్మించబడుతున్న ఈ ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. త్రిమూర్తుల దేవతలను విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించామని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి దేవతలను దర్శనం చేసుకుని దేవతలకు పండ్లుపలహారాలు ప్రసాదాలు హారతులు ఇచ్చి ప్రజలకు అందించారని తెలిపారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకల పంటలు పండి అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ ముక్కోటి దేవతలను శరణు వేడుతూ అంతా మంచి జరగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, చెరుకు తోట కాలనీవాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమొబైల్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం



**హయత్ నగర్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :** వనస్థలిపురం టు వీలర్ మెకానిక్, ఆటోమొబైల్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమావేశం చింతలకుంటలోని ఫంక్షన్‌హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. గత కొన్ని రోజుల క్రితం నరేష్ అనే వ్యక్తి మరణించిన నేపథ్యంలో అసోసియేషన్ సభ్యులు అందరు కలిసి దాదాపు రెండు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి దృష్టికి పలు సమస్యలు వారి దృష్టికి తీసుకొచ్చారు. అసోసియేషన్ కోసం కొంత స్థలం కేటాయించలని కోరారు, హెచ్.బి.సీ.ఎల్.కంపెనీ వారు బి.ఎ.సిక్స్ ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, అసోసియేషన్ సభ్యులు అరవింద్ రెడ్డి, మెయిన్, నరేందర్ రెడ్డి, ప్రసాద్, దామోదర్ గౌడ్, అజయ్, నర్సింహా యాదవ్, షేక్ షరీఫ్, హెచ్.బి.సీ.ఎల్. కంపెనీ సభ్యులు సురేష్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



### అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన

# ఓయో రూమ్‌ను తీసేయండి

### ఓయో రూమ్ వద్ద ఆందోళన చేసిన షిరిడి సాయి కాలనీ వాసులు

**కీసర , ఫిబ్రవరి 23(జనం సాక్షి):** అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన ఓయో రూమ్ ను తీసేయాలని కోరుతూ ఆదివారం నాగారం మున్సిపాలిటీ లోని రాంపల్లి గ్రామం ,షిరిడి సాయి కాలనీ వాసులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ షిరిడి సాయి కాలనీలో ఇటీవల ఓయో రూమ్‌ను కొందరు ఏర్పాటు చేయడంతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండటం తో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నివాసం ఉంటున్న కాలనీ మధ్యలో ఓయో రూమ్ ఉండటంతో ఈ రోడ్డు మార్గం గుండా నే ప్రధాన దారికి వెళ్లే మహిళలు ,చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న ఓయో రూమ్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని, ఓయో రూమ్‌ను ఇక్కడి నుండి తీసివేయలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు.మున్సిపల్, పోలీస్ అధికారులకు ఓయో రూమ్ పై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో షిర్డీసాయి కాలనీ ప్రెసిడెంట్ నరేష్ కుమార్, సభ్యులు జగన్ రెడ్డి, గొంగళ్ల కృష్ణ, చంద్రశేఖర్, జయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, సాయికుమార్, వెంకన్న, వెంకటేష్, దేవేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

### యూజిసి “నెట్” పరీక్షలో

# విజయం సాధించిన గోపి

### అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు యు.రమేష్ బాబు అభినందనలు



**కొడంగల్, ఫిబ్రవరి 2(జనంసాక్షి) :** దౌల్తాబాద్ మండలంలోని బిచ్చాల్ గ్రామానికి చెందిన గోపి, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే “యూజిసి నెట్” పరీక్షలో విజయం సాధించాడు. మారుమూల ప్రాంతం బిచ్చల్ లో ఒక మామూలు రైతు యస్.నర్సప్ప, నర్సమ్మ దంపతులకి జన్మించిన గోపి, ఆర్థిక అవసరాలకు కుటుంబంపై ఆధారపడకుండా తను ఉన్నత విద్యను చదవాలని ఒక దృఢమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎన్ని కష్టాలు ఎదురైనా ఎక్కడ కూడా వెనతిరిగి చూడకుండా తను చదువుకోడానికి ఆర్థిక పరిస్థితుల కోసం మేస్త్రిపని, సెంట్రింగ్ పని చేస్తూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎమ్.ఏ తెలుగు పూర్తిచేశాడు.ప్రస్తుతం జూనియర్ కాలేజ్ లెక్చరర్‌గా కొనసాగుతున్నాడు. అక్కడనే ఆపకుండా ఇంకా పై చదువులు చదువుకోవాలని దృఢ సంకల్పంతో యూజీసీ నెట్ లోకూడా విజయం సాధించినందుకు కొడంగల్ తాలూకా అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు యు.రమేష్ బాబు గోపికృష్ణకు అభినందనలు తెలియజేయడం జరిగింది.



### శివాజీ శంబాజీ జీవిత

# చరిత్రను తెలుసుకోవాలి

**బోడుప్పల్,జనంసాక్షి :** శివాజీ శంబాజీ మహారాజ్ లు హైందవ సామ్రాజ్యం కోసం, మాతృదేశం కోసం వీరోచితంగా పోరాడి దేశానికి, ధర్మానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులు అలాంటి మహనీయుల జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆర్కే యువభారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ తెలిపారు. పీర్జాదిగూడ నుండి సుమారు 250 మందితో రాము యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయలుదేరి ఉప్పల్ లోనీ ఏషియన్ తియేటర్లో చావా మూవీని తిలకించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గీత, నిర్వాహకులు శ్రీనివాస్ స్వామి, మహేష్, వివిధ కాలనీలో ప్రజలు, బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారు పవన్ రెడ్డి, పిఎంసి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :** నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన శివలింగ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ షింబిపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం శంబిపూర్ రాజు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరు కావడం తాను అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, శంబిపూర్ కృష్ణ, గోపాల్ రెడ్డి, కుంటి నాగరాజు, సుధాకర్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్, నల్తూరి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, అర్కల సీతయ్య, తిరుమలేష్, మురళి, అశోక్, లక్ష్మణ్, ఈశ్వర్, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టికర్తలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమేది

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్.



**తాండూరు ఫిబ్రవరి 23(జనంసాక్షి) :** సంపద సృష్టికర్తలకు బడ్జెట్‌లో ప్రాధాన్యంలేదని సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. ఆదివారం తాండూర్ పట్టణం లో సీఐటీయు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంపద సృష్టికర్తలైన కార్మికులకు బడ్జెట్లో ప్రాధాన్యతపై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య మాట్లాడుతూ దేశంలో ప్రత్యక్ష పన్నులు పెంచి పరోక్ష పన్నులు తగ్గించి కార్మికులను న్యాయం చేయకుండా,పెట్టుబడి దారుల సంపద పై పన్నును తగ్గించడమేమిటని ప్రశ్నించారు. సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గం 58 కోట్ల మంది ఉన్నారని,50 లక్షల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్ లో కేవలం 3600 కోట్లు మాత్రమే కార్మిక శాఖకు కేటాయించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు .కార్మిక వర్గానికి వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించడం వల్ల దేశం అన్ని రంగాలలో అగ్రగామిగా ముందుకు వెళ్తుందని, కానీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం గురించి కాకుండా అంబానీలు ఆదానిలపై ఆధారపడి బడ్జెట్ ను ప్రవేశపెట్టారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి న్యాయస్థానాలు వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 13 లక్షల కోట్ల రూపాయలు మాఫీ ఎందుకు చేశారని ప్రశ్నించారు. పెట్టుబడిదారులకు ఇస్తే రాయితీలు పేదలకు ఇస్తే దేశానికి భారం ఎలా అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ ను కార్మిక వర్గం అర్థం చేసుకొని కేంద్రం బడ్జెట్ ను సవరించేంత వరకు జరిగే పోరాటాలలో కార్మిక వర్గం భాగస్వాములై ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు కే చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన బిజెపి నాయకులు భరత సింహారెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్, గార్డెన్ కాలనీ ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లు తదితర సమస్యలపై బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం భరత సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**అల్వాల్ ఫిబ్రవరి 23(జనం సాక్షి):** మచ్చ బొల్లారంలో, సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో అరుంధతి ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ మాట్లాడుతూ, గతంలో తమ సేవా సమితి ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని, తాజా శిబిరాన్ని అరుంధతి ఆసుపత్రి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసిజి టెస్టులు ఉచితంగా నిర్వహించడంతో పాటు, అవసరమైన ఔషధాలు కూడా పంపిణీ చేశారు. అలాగే, వైద్యులు ప్రజలకు అవసరమైన సూచనలు, జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అరుంధతి ఆసుపత్రి వ్యవస్థాపకులు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి సురేష్ సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి, పరమేష్, అతిక్, జావిద్, మహేష్, వినయ్, డప్పు రాజు, రాజేష్, మధుసూదన్ రెడ్డి, శ్రీను, సందీప్ రెడ్డి, సతీష్, బషీరుద్దీన్, ఇతర బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.